
# ఉద్ధరింపు

## -కాలువ మల్లయ్య



"ఏయ్! స్వాతీ! నాకు ప్రమోషనొచ్చింది. ఐ గాట్ ప్రమోషన్. నేనిప్పుడు పెద్ద ఆఫీసర్ని. మన జీతం, ఉద్యోగ హోదా పెరిగాయి. నీకేం కావాలో కోరుకో"

ఇంట్లో కొస్తూనే భార్యను కౌగిట్లోకి తీసుకుంటూ సంబరపడి పోతూ అన్నాడు వీరాజీ.

భర్త కౌగిలిని విడిపించుకొని దూరం జరిగింది స్వాతి. "అలాగా సంతోషం! అంటే...? మీ ఉద్యోగ హోదా పెరిగిందన్న మాట" పొడిపొడిగా అని వంట గదిలోకెళ్ళిపోయింది స్వాతి.

ఈ వార్త విని తన భార్య ఎగిరి గంతేసేంతపని చేస్తుందనుకున్న వీరాజీకి ఆశాభంగమే అయింది. ఏ మాత్రం స్పందన కనబడనీయకుండా అదెవరి వార్తో అయినట్టు ముఖం పెట్టి లోపలి కెళ్ళిన భార్య వైపే చూస్తూ కొద్ది క్షణాలలాగే నిల్చున్నాడు వీరాజీ. కొద్ది సేపాగి సోఫాలో కూర్చొని కాళ్ళు చాపుకున్నాడు.

ఈ మధ్య కాలంలో భార్య ముభావంగా ఉండటం, ఏదో కోల్పోయిన దానిలా ఉండటం గమనిస్తున్నాడు. "ఆమెందుకిలా ఉంటుంది? తానామెకేం తక్కువ చేస్తున్నాడు? తన ప్రవర్తనలో ఎక్కడైనా లోపముందా?" అని తనను తానే ప్రశ్నించుకున్నాడు.

తానామెకు దుఃఖం కల్గించే ఏ పని చేసిన జ్ఞాపకాలూ లేవతనికి. మరి స్వాతి ఎందుకిలా ఉంటుంది?

తనలో తాను తర్జనభర్జన పడుతున్నాడు వీరాజీ. అన్నం పాత్ర దింపి ముందు గదిలో కొచ్చి కూర్చుంది స్వాతి. "ఏంటోయ్ నాకు ప్రమోషనొచ్చిందని సంతోషం చెబుతుంటే ఆముదం తాగినట్టు ముఖం పెడ్తున్నావెందుకు? నాకు ప్రమోషన్ రావడం నీకిష్టం లేదా?" అడిగాడు వీరాజీ!

"ఎందుకిష్టం లేదు? సంతోషమే కాని ఒక్క మాట డుగుతాను సమాధానం చెబుతారా?"

"ఒక్కమాటేంటి? ఎన్ని మాటలైనా అడుగు." నవ్వుతూ అన్నాడు.

"ప్రమోషనొచ్చింది మీకు కాని నాకు కాదు గదా! మీ హోదా పెరిగితే నా కొచ్చేదేంటి? నా హోదా ఏం పెరగలేదు కదా! నేను మీ భార్య గానే తప్ప వేరే రకంగా గుర్తింపబడను కదా. మీ ప్రమోషన్ వల్ల నా కంటూ ప్రత్యేకంగా ఏం ఒరిగిందని నాకపరిమితమైన సంతోష ముంటుందో చెప్పండి?"

భార్యమాటలకాశ్చర్యంతో నోరు తెరిచాడు వీరాజీ. ఆ మాటల్లో ఎంతో గమనించాడు.

"అంటే? నా గౌరవం, హోదా, అభివృద్ధి నీవి కాదా? నేను సంపాదిస్తున్న దెవరి కోసమోయ్? అన్నాడు.

"మీది నా దెలా అవుతుంది? మీకు సంసారముంది. పిల్లలున్నారు. ఉద్యోగముంది. ఇల్లుంది. సంఘంలో ఓ హోదా ఉంది. మరి నాకేమున్నాయి. ?

పేద దళిత కుటుంబంలో పుట్టి కూలీ చేసుకుంటూ బతికి పెళ్ళికి ముందు గోచీ పెట్టుకుని మొరటుగా ఉండే సాయమ్మేనా ఇలా మాట్లాడేది? అనుకున్నాడు వీరాజీ. ఆమె అంత తార్కికంగా మాట్లాడడం ఆనందంగానే ఉన్నా ఆమెనలా మాట్లాడిస్తున్న విషయాలేమిటో అతనికి అర్థం కావడం లేదు.

"స్వాతీ! ఏంటి? నీకెమైంది ఎందుకిలా మాట్లాడుతున్నావు? నిన్ను నేనేమైనా నొప్పించానా?" అన్నాడు.

"మీరాందోళన పడాల్సిన అవసరమే లేదు. మీకు నేనేం దూరం కాను. ఇలాగే నా కంటూ ఏ వ్యక్తిత్వమూ లేకుండా చచ్చేవరకూ బతుకుతాను. మీకు భార్యగా మీ పిల్లలకు తల్లిగా వంటమనిషిగా పని మనిషిగా... భోజ్యేషుమాత, శయనేషు రంభగా కలకాలం బతుకుతాను.. మీరేం బెంగపెట్టుకోవద్దు"

ఆ మాటలతో ఆమెంత ఘర్షణ ననుభవిస్తుందో అర్థం చేసుకున్నాడు వీరాజీ. కానీ ఆమెలో ఇంత ఘర్షణ ఉండటానికే కారణమూ కనబడటంలేదతనికి.ఆమె వ్యక్తిత్వానికో విలువిస్తున్నాడు తాను. తనతో అన్ని విధాలా సమానంగా చూసుకుంటున్నాడు. అయినా భార్య నోటి నుండి అలాంటి మాటలు రావడానికి గల కారణం అర్థం కావడం లేదతనికి.

"ఏంటోయ్... ఎందుకిలా మాట్లాడుతున్నావు. నువ్వేనా మాట్లాడుతున్నదసలు. నీకేమైందో చెప్పు స్వాతీ"

"ఫర్వాలేదే... మీకు నా పేరు జ్ఞాపకముంది కదా! మీకైనా జ్ఞాపకముంది. లోకానికెలాగూ తెలియదు. నేను కూడా నా పేరు మరచిపోయి చాలా రోజులే ఐంది"

"పేరును మరిచిపోవడమేంటి? జోక్ చేస్తున్నావా?..."

"మర్చిపోకేం చేస్తానండి... నాకు పేరెక్కడుంది... మీరు మంచి మూడ్‌లో ఉన్నప్పుడో ఏదైనా సంతోషకరమైన వార్త తెలియజేయాలనుకున్నప్పుడో స్వాతి అని పిలుస్తారు. మిగతా సమయాల్లో 'ఏమోయ్','ఏయ్ ఉన్నావా?', 'నిన్నేనోయ్' అనే కదా పిలిచేది.మన పిల్లలు 'అమ్మ'నే పిలుస్తారు. ఇతర్ల పిల్లలు 'ఆంటీ' అంటారు. ఇరుగుపొరుగు ఆడవాళ్ళు 'వదినా' అనీ, దూరంవాళ్ళు 'మిసెస్ వీరాజీ' అనీ పిలిస్తే ఎవర్నో పిలిచినట్టనిపిస్తుంటుంది..."

స్వాతి చెప్పిన విషయాల్లో నూటికి నూరు పాళ్ళు సత్యాలున్నట్టు గమనించాడు వీరాజీ. ఎంతయినా తన భార్య తెలివైనది. తాను చదవమన్న స్త్రీ వాద ఉద్యమాలు, సాహిత్యం ప్రభావం ఆమెపై బాగానే పడిందని అర్థమవుతూనే ఉంది. వాటి ప్రభావంతో ఆమె ముఖంలో తేజస్సు లాంటిదొచ్చింది కాని ఆమిలా మాట్లాడటం? ఆమెను విద్యావంతురాల్ని చేసి తాను తప్పు చేశాడా? ఆమెను అంధకారంలో ఉంచి సర్వసుఖాలు అనుభవిస్తున్నట్టు భ్రమింప జేస్తూ ఉంచడం తనకిష్టం లేదు. కాని ఆమె అవగాహన తమ మధ్య అడ్డుతెరై నిలుస్తుందా?

కొద్ది క్షణాల్లో వీరాజీలో ఎన్నో ప్రశ్నలు. ఆలోచనలు. "స్వాతీ! నా ప్రవర్తనేమన్నా బాధాకరంగా ఉందా నీకు? నువ్వు చేస్తానన్న పనులకేమైనా అడ్డు తగిలానా? మరి నువ్వెందుకిలా మాట్లాడుతున్నావు? నీకే అన్యాయం చేశాను?"

"నో...నో...నో.. మీరు నాకే అన్యాయమూ చేయలేదు. మీలాగా భార్య మనసెరిగి ప్రవర్తించేవాళ్ళు నూటికొక్కరు కూడా ఉండరు. మీరు నాకన్ని అవకాశాలూ కల్పించారు. మీరు చాలా విశాలదృక్పథంతో ప్రవర్తిస్తున్నారు. అయినా నా కెందుకో మనస్తాపం తప్పడం లేదు. మీ భార్యగా ఉన్న నాకే ఇలాంటి పరిస్థితులుంటే మరి ఇతర ఆడవాళ్ళ సంగతేంటి? మీరు నన్ను విద్యావంతురాల్ని చేసిరకరకాల పుస్తకాలు చదివించి సామాజికావగాహన కలిగేలా చేసి తప్పు చేశారేమో! వ్యక్తిత్వం కలిగి ఉండటం కంటే ఏం తెలియకుండా బతికితే ఈ మనస్తాపముండేది కాదేమో. నాలో ఆలోచన కలగడమే పాపమైంది. అదే నాకు దుఃఖహేతువైంది. నేను పూర్వపు సాయమ్మలా ఉంటేనే బాగుండేదేమో" అంటూ ఏడ్చింది స్వాతి.

భార్యమాటల్లోని లోతును వేదనను అర్థం చేసుకుంటున్నాడు వీరాజీ. అందుగ్గల కారణాలను తనకు సాధ్యమైనవైతే దూరం చేయాలనుకున్నాడు.

స్వాతీ! నువ్వు చిన్న విషయాలను తీసుకుని పెద్దగా ఆలోచిస్తున్నట్టు కనబడుతున్నావు. నీ ఆవేదనకు గల కారణాలేంటోచెప్పు. సంసారమనేది స్త్రీ పురుషుల మధ్య ఓ అడ్జస్ట్‌మెంట్ లాంటిదే. అసలు నువ్వేం కోరుకుంటున్నావో చెప్పు?..."

"పైకి మీరనే అడ్జస్ట్‌మెంటనే మాటబాగానే అనిపిస్తుంది. కానీ తనదికాని తన కర్తృత్వాన్నేమాత్రం మిగల్చని సంసారం కోసం స్త్రీయే అన్ని విధాలా సర్దుకు పోతూ బతకాల్సి వస్తుంది.నాలాంటి వా[illegible] ఆవేదనకు గల కారణాలను మీరు తొలగించలేరు. వ్యక్తిగతంగా మీరెంత మంచివారైనా ఎంతవిశాల దృక్పథమున్న వారైనా మీరా పని చేయలేరు. ఎందుకంటే ఇవి వ్యక్తిగతమైనవి కావు. సామాజిక పరమైనవి. తామెంతో వివక్షకు గురవుతున్నామని తెలియకుండానే చాలా మంది స్త్రీలు జీవితాలను గడిపేస్తున్నారు. కానీ ఈ వివక్షెంత దారుణంగా స్త్రీ బతుకును పరాధీన బతుకుగా మారుస్తుందో అసలామెకంటూ బతుకే లేకుండా చేస్తుందో బాగా ఆలోచిస్తే కాని అర్థం కాదు. అనుభవిస్తే కాని తెలియదు..." అంది స్వాతి.

ఆమె కోసం ఎదురుచూడకుండా లేచి బెడ్‌రూమ్‌లోకెళ్ళాడు. బట్టలు మార్చుకున్నాడు. స్నానం చేసి లుంగీ కట్టుకున్నాడు. వేసవి సెలవులను గడపడానికి అమ్మమ్మ ఊరెళ్ళిన పిల్లలను జ్ఞాపకం చేసుకున్నాడు. మంచంమీద వెల్లకిలా పడుకున్నాడు.

కళ్ళు మూసుకున్న వీరాజీ కళ్ళ ముందెన్నో దృశ్యాలు కదులుతున్నాయి.

వంటపనిలో నిగమ్నమై ఉంది స్వాతి.

వీరాజీ మనసు గతంలో విహరిస్తుంది....

★ ★ ★

కూలినాలిచేసుకుంటూ బతికే దళితకుటుంబంలో పుట్టింది సాయమ్మ. కుటుంబమనుభవిస్తున్న దుర్భర దారిద్ర్యం వల్ల ఏడవ తరగతి తోనే ఆమెను బడి మాన్పించారామె తల్లిదండ్రులు.తల్లితో కూలి పనులకెళ్తూ ఎన్నో అవమానాలు భరిస్తూ కాలం గడుపుతుంది సాయమ్మ. దళితకుటుంబంలో పుట్టినా చిదిమి దీపం బెట్టేట్టున్నసాయమ్మ రూపం ఆమెకు శాపం కాకుండా కాపాడుకోవడానికి ఆమె తల్లిదండ్రులు నానా యాతనలు పడుతున్నారు. తమ కూతురు పెళ్ళి గూర్చి ఆలోచిస్తున్నారు. ప్రయత్నాలూ చేస్తున్నారు. వెదుకబోయే తీగ కాలికి తగిలినట్లు ఆమెనే వెతుక్కుంటూ వచ్చాడు వీరయ్య. విద్యాధికుడైన వీరయ్యది వాళ్ళ పక్కూరే. మంచి ద్యోగంతో పాటు ఆదర్శభావాలు నాసిగా కలిగి ఉన్నాడు వీరయ్య. ఆమెను పెళ్ళి చేసుకుంటానన్నాడు.తనకే కట్నమూ వద్దన్నాడు. ఆమె అందమే ... కోటిరూపాయల కట్నమన్నాడు. వాళ్ళకో ... అనుమానాలన్నిట్నీ నివృత్తిచేశాడు.

"నేనూ దళితున్నే. మా నాన్న పాలేరుగా మా అమ్మకూలి పనిచేస్తూ బతికేవారు. నాకున్న చదువు ఉద్యోగం సమాజంలో నాకోస్థానాన్ని కల్పించాయి. నేను నా గతాన్ని మరిచిపోకుండా నా పూర్వకుటుంబస్థాయి ఇంటమ్మాయిని చేసుకోవాలనుకుంటున్నాను. పోగా మీ అమ్మాయి నాకన్ని విధాలుగా నచ్చింది. నేనామెను పెళ్ళి చేసుకోవడానికి మన స్ఫూర్తిగానే అంగీకరిస్తున్నాను. ఆమెను నేను ఉన్నత విద్యావంతురాల్ని చేస్తాను. ఇప్పుడున్న అవకాశాలనుపయోగించుకుని ఆమెనన్ని విధాలా తీర్చి దిద్దుతాను" విషయాన్ని వివరించి చెప్పాడు వీరయ్య.

వీరయ్యతో సాయమ్మ పెళ్ళయింది. ఆమె పేరును పెళ్ళికి ముందే స్వాతిగా మార్చాడు: ఆమె కోరికపై తన పేరును వీరాజీ గామార్చుకున్నాడు. ఎక్స్‌టర్నల్ విద్యావకాశాల్ని ఉపయోగించుకుని ఆమెతో టెన్త్ రాయించాడు. స్వతహాగా చురుకైనదైన స్వాతికి టెన్త్ పాస్ కావడం కష్టమేంకాలేదు. అప్పటికే ఉన్న సార్వత్రిక విశ్వవిద్యాలయం ఎంట్రెన్స్ రాయించాడు. డిగ్రీలో చరి పూర్తి చేసింది స్వాతి ఆ తర్వాత ఎమ్మే కూడా పూర్తి చేసింది. స్వచ్ఛంద ...ల తో పరిచయాలు, స్త్రీ వాద ఉద్యమాలతో పరిచయం పెంచుకోవడానికి ప్రోత్సహించాడు వీరాజీ. గురజాడ, చలం, రంగనాయకమ్మ ల రచనలతో పాటు అనేకపుస్తకాలు చదువుతుంది స్వాతి. వార్తా పత్రికలు,ఇతర మ్యాగజైన్స్ చదవడమూ అలవాటు చేసుకుంది. భర్త ఆఫీసుకు, పిల్లలు బడికి పోయిన తర్వాత ఆమెను ఇంటి పనులతో పాటు చదువుకోవడమలవాటయింది.

అనేక పుస్తకాలు చదవడం వల్ల కలిగిన పరిజ్ఞానంతో, ఎన్నో జీవితలను నిశితంగా పరిశీలిస్తున్న అనుభవంతో ఓ అవగాహనకు రావడానికి ప్రయత్నిస్తుంది స్వాతి. ఆమిప్పుడు సమాజంలో జరుగుతున్న సంఘటనల గూర్చి ఎంతగానో పరిశీలిస్తుంది. ఇప్పుడామెలో అలజడి మొదలైంది. అసంతృప్తి మొదలైంది. తన వ్యక్తిగత జీవితంలో చెప్పుకోదగ్గ ఒడిదుడుకులు లేకున్నా ఇప్పుడామె ప్రశాంతంగా ఉండలేకపోతుంది.

ఆమెలోని అలజడిని కొద్దికొద్దిగా గమనిస్తూనే ఉన్నాడు వీరాజీ. అయితే అతడామెను ఒక్కకోణంలోంచే చూస్తున్నాడు. పేద దళితకుటుంబంలోంచి వచ్చిన స్త్రీని తాను విద్యావంతురాల్ని చేసి, ఆలోచనా పరువాల్ని చేసి ఆమెకు మంచిజీవిత మిచ్చి ఆమె నుద్ధరించాననే అనుకుంటున్నాడు.

ఆమెతో మనసు విప్పి మాట్లాడాలనుకుంటున్నాడు.

★ ★ ★

"ఏం చేస్తున్నారు? ఇంకా నా మాటలగూర్చే ఆలోచిస్తున్నారా? అంటూ ఆ గదిలో కొచ్చిన స్వాతి మాటలు విని ఈ లోకంలో కొచ్చాడు వీరాజీ. తలూపాడు.

లేచి కూర్చున్నాడు. ఆమెను దగ్గరకు తీసుకున్నాడు. "టేబుల్ పై అన్నీ సర్దాను .భోంచేద్దాం పదండి" అంది.

ఇద్దరూ కలసి డైనింగ్ టేబుల్ దగ్గర కెళ్ళారు. కలిసే భోంచేశారు.

గిన్నెలన్నీ సర్దడంలో స్వాతికి సాయం చేశాడు వీరాజీ. ఈరోజామెతో అన్నీ మాట్లాడాలనే అనుకుంటున్నాడు వీరాజీ.

భర్తతో పాటు బెడ్‌రూంలోకి వెళ్ళింది స్వాతి. తన పక్కనే కూర్చోబెట్టుకున్నాడామెను.

"స్వాతీ నువ్విలా ఉండడం నేను భరించలేను. నేను నీకేం లోటుచేశానో చెప్పు? స్త్రీ బానిసత్వ విధానం నాకు నచ్చదు. స్త్రీపై మగవాడి ఆధిపత్యమూ నాకిష్టంలేదు. మంచయినా చెడ్డయినా స్త్రీ పురుషులిద్దరికీ సమానంగా ఉండాలన్నదే నా థియరీ. అందుకే నా మిత్రులు కొందరు సెక్సు మాత్రమే చూపే ఇంగ్లీషు సినిమాలకు రమ్మన్నా నా భార్యతో పిల్లలతో కలసిచూడలేని సినిమాలు నేను ఒక్కణ్ణే ఎందుకు చూడాలని ఇంతవరకూ నాటి జోలికి పోలేదు. స్త్రీలు చూడకూడదు కాని మనమయితే చూడొచ్చనే విషయాన్ని నేనంగీకరించను వ్యభిచారం విషయంలోనూ నా అభిప్రాయా లంతే.శీలం స్త్రీకైనా,పురుషునికైనా సమానమే. అలాగే తాగుడు. తాగుడు మంచిదయితే భార్యాపిల్లలతో కలిసి తాగాలి. భార్యతాగకూడదు కాని భర్తతాగొచ్చంటే నేనొప్పుకోను. నేనేవైతే నమ్ముతున్నానో వాటినే అనుసరిస్తున్నాను. అయినా నీకెందుకీ అసంతృప్తో నాకు తెలియడం లేదు. ఇంక నన్నేలా మారమంటావో చెప్పు!" అన్నాడు.

భార్యను దగ్గరకు తీసుకుని అనునయంగా అడిగాడు వీరాజీ. భర్తను వ్యక్తిగతంగా తప్పుపట్టడానికి అతని దగ్గర ఏలోపమూ కనబళ్ళేదు స్వాతికి. తనను వేధిస్తున్న సమస్యలు వ్యక్తిగత మైనవికావు. అలాగని వీరాజీ లాంటి భర్తదొరకడం తన భాగ్యంగా తలిచి తనను తాను సంతృప్తి పరచుకోవడమూ ఆమెకిష్టం లేదు.

"మీ వల్ల వ్యక్తిగతంగా నాకే బాధా లేదు. స్త్రీ పరమైన వివక్షా లేదు. మీలాగే అందరూ విశాలదృక్పథం గలవారుండరు. అలా లేని వారితో స్త్రీ అనుభవిస్తున్న వివక్ష, హింస బయటకు కనబడ్తున్నవే. నాలాంటి వాళ్ళనుభవిస్తున్న బాధ సామాజిక పరమైనది. పైకి కనబడని వివక్ష. మీరడుగుతున్నారు కాబట్టి నేను చెబుతున్నాను. నేను పైకి మంచి జీవితం అనుభవిస్తున్నట్టే కనబడ్తుందికదా? అసలు నాకంటూ ఏం మిగిలిందో చెప్పండి? అసలు నేనేంటి?

సూటిగా ప్రశ్నించింది స్వాతి.

ఆ మాటల్లోని అంతరార్థం బోధపడలేదు వీరాజీకి. "ఏంటి స్వాతీ! నీకేం తక్కువైంది. కొన్ని లక్షల విలువ చేసే ఇల్లు నీ పేరు మీదనే కట్టించాను కదా! ఆ ఇల్లు నీదికాదా? ఏడిపాజిట్ చేసినా ఇద్దరి పేరు మీదకలిపే చేశాను కదా! నేను సంపాదించిన ఆస్తి నీది కాదా?

వీరాజీ మాటలకు చిన్నగా నవ్వింది స్వాతి. "ఇల్లు నా పేరు మీదుంది. అంటే కాగితాల మీద నా పేరుంది. కాబట్టి అది నాదే అవుతుందంటారా? మీరు కట్టించిన ఇల్లు నా దెలాఅవుతుంది? అది నా ఇల్లని ఎవరైనా ఎప్పుడైనా అనేప్పుడు విన్నారా. కాగితాల మీద నా పేరుందేమో కాని ప్రచారంలో మాత్రమిది మీ ఇల్లుగానే చలామణి అవుతుంది. అదెవరిల్లంటే చెప్పేది మీ పేరే. అసలు నా పేరెంత మందికి తెలుసని? సరే. అది నా ఇల్లే అనుకుందాం. మరి దాని మీదొచ్చే ఆదాయాన్ని నా ఇష్టమున్నవాళ్ళకిచ్చుకోవచ్చా? నా ఇష్టమున్నట్టు వాడుకోవచ్చా? అదంతా ఎందుకు? ఆ ఇల్లు నాదే కాబట్టి దాన్ని నా కొడుక్కు కాక నా కూతురు కిచ్చుకోగలనా? ఇస్తే ఏ అల్లకల్లోలం కాకుండా ఉంటుందా? ఇవన్నీ కాని పనులని మీకు తెలుసు. నాకు తెలుసు. ఆదాయపు పన్ను గొడవల్నుంచిరక్షించుకోవడానికో, ఇతర సమస్యల నుంచి తమను తాము కాపాడుకోవడానికో భార్యలపేర్ల మీద ఇళ్ళు కడతారు మగవాళ్ళు. అంతే తప్ప ఆ ఇళ్ళ పై సర్వాధికారాలూ పురుషులకే ఉంటాయి కాదంటారా? అంది స్వాతి.

అమ్ముకోదలచుకుంటే అమ్ముకోవోయి ఆ ఇల్లుని.



## అలసట ఎరుగని షారూఖ్

నిజమట ! ఎంతసేపు పని చేసినా అలిసి పోని షారూఖ్‌ఖాన్ గురించి చెప్పుకుంటారు. దాని గురించి చెబుతూ "నాకు సాధారణంగా అలసట కలగదు. అందరికీ వేరు వేరు ఎనర్జీ లెవెల్స్ ఉంటాయి. రోజంతా షూటింగులో అలసిపోయి ఇంటికెళ్ళి నా భార్య తల నొప్పి అంటే ఆమె తలపడతాను. అబ్బాయి లేచి ఉంటే వాడికి అలసట కలిగి నిద్రపోయేదాకా ఆడుకుంటాను. అప్పుడు ఎనిమిది మందిని కలిసి మాట్లాడినా అలసట కలగదు. తెల్లారుజామున నాలుగు దాకా పని చేసినా అలసట అనిపించదు. జూహీ, అజీజ్ కూడా నన్ను విశ్రాంతి తీసుకోమని చెప్పేవారు. తెల్లారుజామున నాలుగ్గంటలకు ఇంటికెళ్ళినా, ఏడింటికి మళ్ళీ షూటింగుకు రెడీ అవుతాను. ఇన్నాళ్ళూ దిష్టి తగులుతుందని చెప్పలేదు కానీ ఇప్పుడంత పట్టింపులేదు" అంటున్నారు షారూఖ్. ఒకప్పుడు అమితాబ్, దిలీప్‌లలాంటి వాడని అంటే పొగడ్తగా భావించేవాడట. కానీ వారిలాగా కావాలంటే కనీసం పావు శతాబ్దం-అంటే పాతికేళ్ళు-ముందు పుట్టుండాలంటాడు. అమితాబ్‌తో పని చేస్తున్నప్పుడు కానీ తనెంత తక్కువవాడో అర్థం కాలేదట ! మీ వినయానికి హేట్సాఫ్ ఖాన్‌గారూ !

నీకు మాత్రం మన కుటుంబం గురించి మన పిల్లల గురించి మన పిల్లల భవిష్యత్తు గురించి పట్టింపు బాధ్యత లేదా? రత్నాల్లాంటి ఇద్దరు పిల్లలున్నారు మనకు. అన్నిట్లో ఫస్టొస్తూ మనకు పేరు తెస్తుంటే నాకేం లేదంటావెందుకు? సరే. ఆస్తి సంగతి వదిలేద్దాం. మరిపిల్లలో పిల్లలు నీ పిల్లలు కాదా?" అన్నాడు ఆమెను మరింత దగ్గరకు తీసుకుంటూ.

"నా పిల్లలా ? అనెక్కడుంది. దానికి రుజువేంటి? వాళ్ళు మీ పిల్లలే అనడానికనేక రుజువులున్నాయి. స్కూలు రికార్డులు, ప్రోగ్రెస్ కార్డులు, డేటాఫ్ బర్త్ సర్టిఫికెట్లు, రేపు రాబోయే యోగ్యతా పత్రాలు ఇంకెన్నో అన్నిట్లోనూ తండ్రి పేరే గదా ఉండేది. పక్కనైనా తల్లి పేరుండొచ్చు గదా. అదీ లేదు. మరి నా పిల్లలనడానికి ఆధారాలేంటి? తొమ్మిది నెలలు రక్తమాంసాలు పంచి కడుపులో పెంచుతుంది స్త్రీ.మరో జన్మలాంటి కష్టాలననుభవించి పిల్లలను కంటుంది. నిజానికి కనేప్పుడు చిన్నతనంలో తల్లి ఖచ్చితం. తండ్రి నమ్మకం మాత్రమే. తండ్రెవరో తల్లి చెబితేనే తెలుస్తుంది. తర్వాతే మవుతుంది? తల్లి పూర్తిగా మాయమవుతుంది. అన్నిట్లోనూ తండ్రే. ఫలానాతని కొడుకని, కూతురని ఉంటాయి. ఈమె తల్లని చెప్పాల్సిన పరిస్థితి. క్రమంగా క్రమంగా తల్లి ఐడెంటిటీ పోతుంది. కొత్త ప్రదేశంలోనైతే ఈమె తల్లని రుజువు చేసుకోవాల్సిన పరిస్థితులు. ఇవన్నీ స్త్రీకెంత మనస్తాపాన్ని కలిగిస్తాయో ఒక్కసారైనా ఆలోచించారా?"

సూటిగా ప్రశ్నించింది స్వాతి.

ఆమెకు సమాధానాలు చెప్పడానికి సాహసించడం లేదు వీరాజీ. ఆమె అంత తార్కికంగా స్త్రీల సమస్యల లోతులకెళ్ళి మాట్లాడుతుంటే వాటికి సమాధానాలు చెప్పడమంత సులభం కాదనుకున్నాడు.

అయినా ఏదో సమాధానం చెప్పాలనుకున్నాడు. "ఏంటోయ్. నీకు స్త్రీవాద భావాలు బాగా ఒంటబట్టినట్లున్నాయి. స్త్రీవాదమంటే పురుష ద్వేషం కాకూడదన్న విషయం మాత్రం గుర్తుంచుకో. స్త్రీ పురుషులు ఒకరు లేందొకరు బతుకు కొనసాగించడం కష్టం. అలా కొనసాగించినా ఆ జీవితం సంపూర్ణమే. ఇద్దరికీ ఒకరి అవసరమొకరికుంది. ఏ ఒక్కరూ లేకున్నా సృష్టి లేదు. జాతి మనుగడయే లేదు. దీన్నర్థం చేసుకోవాలి గాని అన్నిటికీ కూపీలు లాగుతూ దీర్ఘంగా ఆలోచిస్తే వచ్చేదేముంది. ఒకప్పుడు మాతృస్వామ్య వ్యవస్థ అమల్లో ఉండేది. అప్పుడు ఇంటికి యజమానురాలిగా స్త్రీ ఉండేది. కాలక్రమంలో పితృస్వామ్యవ్యవస్థ అమల్లో కొచ్చింతర్వాత తండ్రి యజమానయ్యాడు. అందుకే తండ్రికి ప్రాధాన్యత దీంట్లోనూ తప్పులు తీయడం దేనికి? స్త్రీ మీద అణచివేత స్త్రీ వ్యక్తిత్వాన్ని దెబ్బ తీసే అంశాలేమన్నా ఉంటే చూడాలి కాని ఇవన్నేంటి? నాకయితే ఈ విషయం కోడిగుడ్డుకు వెంట్రుకలు పీకడం లాగే అనిపిస్తుంది.

అన్నాడు వీరాజీ.

భర్తకు దూరంగా జరిగి కూర్చుంది స్వాతి. ఆమె ముఖం దుఃఖంతో కోపంతో కందగడ్డలా మారింది.

"ఎంత విశాలదృక్పథమున్నా మీరూ పురుషులే కదా! జన్మతః వచ్చిన పురుషాహంకార బీజాలెక్కడికిపోతాయి. ఇందులో స్త్రీ వ్యక్తిత్వాన్ని దెబ్బతీసే అంశాలే లేవంటారా? అన్నీ తానే అయి చేస్తున్నా తనకంటూ స్త్రీకి ఏమీ మిగలనప్పుడామెకెంతవేదనుంటుందో మీకెలా తెలుస్తుంది? ఏ ఆలోచనా లేక బతికితే ఏ బాధలూ ఉండవేమో! మరిస్త్రీలనందర్నీ అలా బతుకమంటారా? " కోపంగా అంది స్వాతి.



విషయాన్ని తేలికగా చేసి మాట్లాడితే ఫలితమేమిటో చూస్తున్నాడు వీరాజీ. ఆమె ఆగ్రహం సరైందే ననుకున్నాడు. ఆమెను ప్రసన్నురాల్ని చేసుకోవాలని నిర్ణయించుకున్నాడు.

"స్వాతీ! నీ భావాలర్థవంతమైనవే కావచ్చు. నీ ఆవేదనలోనూ అర్థముంది. కాని నువ్వంటున్న విషయాలను మార్చడం ఏ ఒక్కరివల్లనో అయ్యే పని కాదు గదా! అందుకు సామాజిక మూలాల్లోంచి మార్పురావాలి. క్రమక్రమంగా ఆ మార్పు కూడా వస్తుందేమో! నా మట్టుకు నేను చేసిన తప్పేంటి చెప్పు. కూలినాలి చేసుకుంటున్న కుటుంబంలోంచి వచ్చిన నీకు ఇంత మంచి జీవితాన్నిచ్చాను. అయినా నువ్వేదో కోల్పోయినట్టు బాధపడటంలో అర్థమేమంది?"

వీరాజీ మాటలు అతడనుకున్నదానికి సరిగ్గా వ్యతిరేక ఫలితాన్నిచ్చాయి. ఆ మాటామెకు సూటిగా తగిలి మనసు గాయపడింది. భర్తమీదికి సివంగిలా లేచింది స్వాతి.

"అంటే మీరు నన్నుద్ధరించి నాకో గొప్ప జీవితాన్నిచ్చినారనుకుంటున్నారు కదా. ఈ భావం కూడా మీలో అంతర్లీనంగా ఉంది" అంది.

వీరాజీ ఏం మాట్లాడలేదు. భార్యకు మరింత కోపం తెప్పించినందుకు తనలో తనే బాధపడ్తున్నాడు.

"కూలి చేసుకునే కుటుంబంలోంచి వచ్చిన నన్ను మీరు పెళ్ళి చేసుకుని అందలమెక్కించాననుకుంటున్నారు. మీరు నా శరీరాన్ని చూసి తప్ప నన్నేదో ఉద్ధరిస్తాననుకొని పెళ్లి చేసుకున్నారని నేననుకోను. సరే. ఉద్ధరించుదామనే చేసుకున్నారనుకుందాం. మీరు నాకిచ్చిన గొప్ప జీవితం ఏమిటి? కూడు గుడ్డలకు లోటు లేకుండా బతకడమే కదా? అందుకోసం కుటుంబం కోసం నేనెంత చాకిరీ చేస్తున్నాను. ఇది కూలి పని చేయడం కంటేమన్నా తక్కువా? నా శరీరాన్ని ఇష్టమున్నట్టు వాడుకుంటున్నందుకు నన్ను మీ ఇంట్లో ఉండనిస్తున్నారేమో" అందికోపంగా.

"స్వాతీ. నేనలా అనడంతప్పే. దయచేసి అన్నిటికీ పెడార్థాలు తీయకు"

భర్త మాటలతో కొంత శాంతించింది స్వాతి. అయినా తాననుకున్న విషయాలను చెప్పడానికే నిర్ణయించుకుంది.

"ఈ మాత్రం జీవితంకొరకు నేను నా మొత్తం వ్యక్తిత్వాన్నే కోల్పోయి బతుకుతున్నానన్న విషయం మరిచి పోకండి. మా అమ్మనాన్నలు కూలి చేస్తూనే బతికేవారు. అనాగరికంగానే బతికేవారు.కాని మా అమ్మకు తనకంటూ ప్రత్యేకంగా ఓ వ్యక్తిత్వముండేది. దార్ల ఈరమ్మంటే వాడకంతటికే కాదు. ఊరంతటికే తెలుసు. ఆమె పోచయ్య భార్యగానో, మరెవరి తల్లిగానో గుర్తింపబడేది కాదు. పిలువబడేదికాదు. ఆమెనందరూ పేరు పెట్టే పిలిచేవారు. మరి చిన్నపెంకుటిల్లే అయినా ఆ ఇల్లు పోచయ్యిల్లుగా మాత్రమే కాదు ఈరమ్మ ఇల్లుగా కూడా పిలువబడేది. ఆమె కంటూ ఓ పేరుండేది. స్వంత వ్యక్తిత్వముండేది. కోపమొస్తే మా నాన్నను నోటికొచ్చినట్టు తిట్టేది. తాగబుద్ధయితే మా నాన్నతోపాటు కల్లు తాగేది. మమ్మల్ని ఈరమ్మ పిల్లలనీ పిలిచేవారు. మా అమ్మకీ భేషజాలూ ఉండేవి కావు. ఏ అడ్డంకులూ ఉండేవి కావు. మరి నాకు అంత స్వేచ్ఛయినా ఉందా? మా అమ్మ చనిపోతే ఈరమ్మ చనిపోయిందన్నారే కాని ఫలానా వాళ్ళ భార్యచనిపోయిందనలేదు. మరి నేను చనిపోతే వైఫ్ ఆఫ్ వీరాజీ చనిపోతుందంటారు తప్ప మరేమనరు. నాకు పేరు లేకుండాచేసి

ఇల్లు లేకుండా చేసి

నా పిల్లలను నాకు కాకుండాచేసి

అసలు నాకంటూ వ్యక్తిత్వమేలేకుండా చేసి

నన్నేదో ఉద్ధరించానంటున్నారు మీరు...

ఇప్పుడు చెప్పండి. నన్నేపాటి ఉద్ధరించారో మీరు.

ఇందులో ఎంత మోసముందో చెప్పండి..."

భర్తను నిలదీసి ప్రశ్నిస్తోంది స్వాతి...

ఆమె దిక్కే ఆశ్చర్యపోతూ చూస్తున్నాడు వీరాజీ.

తానిన్ని రోజులుగా అనుకుంటున్న ఉద్ధరింపు బండారాన్ని విశ్లేషణాత్మకంగా బయటపెట్టిన భా[rya] వైపు ప్రశంసాపూర్వకంగా చూశాడు వీరాజీ.

అయితే ఆమె వాదంలో ఎక్కడో ఏదో లోపమున్నట్టు అనిపిస్తుందతనికి. ఎంతాలోచించినా ఆ విషయం మాత్రం బోధపడటంలేదు.

దళిత శ్రామికకుటుంబాల్లో మధ్యతరగతి కుటుంబాల్లోలా వ్యక్తిత్వం,పురుషాధిపత్య సమస్యలుండటం చాలా అరుదని స్వాతి వాదంతో అర్థం చేసుకున్నాడు వీరాజీ. ఒకవిధంగా చూస్తే ఇప్పుడు స్త్రీవాదులు పోరాడుతున్న అనేకసమస్యలు దళిత,శ్రామిక కుటుంబాల్లో సమస్యలుగా లేవని ఆమె మాటల వల్ల జీవితానుభవాల వల్ల తెలుసుకున్నాడు వీరాజీ.

అయితే వాళ్ళ స్త్రీ వాద సమస్యలు మధ్యతరగతి స్త్రీ వరకే పరిమితమా? తనలో తాననుకున్నాడు వీరాజీ. అయితే అన్ని రకాల స్త్రీల జీవితాల్లోనూ ఏదో విషాదమున్నట్లే అనిపిస్తుందతనికి.

ఇక భార్యతో వాదించదలచుకోలేదు వీరాజీ.

"స్వాతీ! నీతో నేనేకీభవిస్తున్నాను. నన్నేం చేయమంటావో ఎలా మారమంటావో చెప్పు" అన్నాడు.

నేనిదివరకే చెప్పాను. నేననే సమస్యలు వ్యక్తిగతమైనవి కావని... మీరు పెద్దగా మారాల్సిందేం లేదు. నన్నర్థం చేసుకుంటేచాలు.స్త్రీ ఉద్యోగం చేయడం వల్ల స్త్రీ సమస్యలు పరిష్కారమవుతాయని నేన[ను]కోను. ఉద్యోగం చేస్తున్న స్త్రీల పరిస్థితులూ ఇలా[గే] ఉన్నాయి. అయినా శ్రామిక కుటుంబాల్లోలా స్త్రీ కూడా సంపాదిస్తే ఆమెలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. అందుకోసం నేనుద్యోగం చేయాలని నిర్ణయించుకున్నాను'

నాకంటూ ఓ వ్యక్తిత్వాన్ని సంపాదించుకుంటాను.

ఇల్లునూ సంపాదించుకుంటాను. గుర్తింపునూ సంపాదించుకుంటాను" అంది దృఢవిశ్వాసంతో స్వాతి"

ఆమె మాటలను మనస్ఫూర్తిగా అంగీకరించాడు వీరాజీ. "నువ్వింత సేపూ స్త్రీ వ్యక్తిత్వం సమానత్వం గూర్చి వాదిస్తూ నన్ను మీరనే సంబోధిస్తున్నావు. నేను మాత్రం నిన్ను నువ్వనే అంటున్నాను" అన్నాడు భార్యను దగ్గరకు తీసుకుంటూ వీరాజీ.

"అలవాట్లో పొరపాటు. నాకు తెలియకుండానే నాలోనూ పురుషాధిక్య బీజాలున్నట్టున్నాయి,. ఇప్పట్నుంచి మిమ్మల్ని నువ్వనే సంబోధిస్తాను. లేదా పేరుతో" అంటూ గలగలా నవ్వింది స్వాతి. ఆ నవ్వుతో శ్రుతి కలిపాడు వీరాజీ.